# నిర్వేదం

స్టేషన్లు చెక్క వంతెనదగ్గిర కాని యింకా రైలు రావటంలేదు. రాధిగాడూ, శారదా రైలు పట్టాలమీద హుషారుగా ఆడుకుంటున్నారు. అన్నయ్య బందరు కాలేజీ చదువుకు పోతున్నాడంటే—స్టేషను దగ్గిరకు సాగనంపటానికి తండ్రి జగన్నాధంతో పాటు వాళ్ళూ వచ్చారు.

ఇంకా ఆట్టే టైం లేదు కనుక జగన్నాధం వెంకటసుబ్రహ్మణ్యానికి బస్తీ చదువును గురించీ, జాగ్రత్తలను గురించీ వేగంగా చెబుతున్నాడు.

"ఒరేయ్! అబ్బాయ్, నువ్వు అసలే అమాయకుడివి. తెల్లనివన్నీ పాలు అనుకునే మనస్తత్వం నీది. ఎట్లా చదువుతావో, ఏమిటో! నీకు అక్కడ ఎవ్వరూ 'నా' అనే వాళ్లు వుండరు. నీ తెలివితేటలతో, సామర్థ్యంతో—నీవు నువ్వే బ్రతకాలి. చెప్పినవన్నీ జ్ఞాపకం వుంచుకున్నావా? నీ చదువేమిటో నువ్వేమిటోలాగ వుండాలి. కాలేజీలో చెప్పేది గాబరాపడక శ్రద్ధగా విని—ఏ రోజు పాఠం ఆ రోజు చదువుకోవాలి. నీకు ఒకళ్ళ స్నేహం వొద్దు. బస్తీ కనుక పనీ పాటు లేని రౌడీలు చేరుతారు—జాగ్రత్త! సినిమాలు చూడవాకు. వాటివలనే ఒక్కొక్కప్పుడు పుట్టరాని బుద్ధులు పుడతాయి. ఆడపిల్లలవంక కన్నెత్తి చూడకు. మాటిమాటికీ హోటళ్ళకు పోకు. పెద్దవాణ్ణి చెబుతున్నాను విను. ఫస్టు క్లాసులో ప్యాసు కావాలి! మన కుటుంబంలో ఇంతవరకు పై చదువు చదివిన వాళ్లు ఎవ్వరూ లేరు. ఉద్యోగం చేస్తున్న వాళ్లు అంతకంటే లేరు. నీ మీదనే మా అందరికీ గొప్ప ఆశలున్నాయి. ఆఖరిసారిగా చెబుతున్నాను విను: చదువులో గాని, ప్రవర్తనలో గాని ఎటువంటి లోపం వొచ్చినట్టు మాకు కనబడిందా—వెంటనే చదువు మానిపించి ఇంటికి తీసుకువొస్తాను. ఇవి మనస్సులో మాటి మాటికి జ్ఞాపకం వుంచుకొని, జాగ్రత్తగా చదువు. ఇంతకంటె చెప్పేది లేదు. నారాయణ వొచ్చి నిన్ను అక్కడ దిగవిడిచి ఇంటికి వస్తాడు."

వెంకటసుబ్రహ్మణ్యం పెట్టెమీద కూర్చుని శ్రద్ధగా—పసిపిల్లాడిలా వింటున్నాడు. జగన్నాధం పై ఉపన్యాసం రాత్రినుంచీ బోధిస్తూనే ఉన్నాడు. "నిజంగా నేను యింత అమాయకుడ్నా?" అన్న ప్రశ్న కలిగినప్పటికీ—ఓర్పూ, భయమూ, భక్తి కలవాడు కావటంచేత వెంకటసుబ్రహ్మణ్యం ఆలకిస్తూనే ఉన్నాడు.

స్టేషన్లోని జనమంతా ఒక్కసారి లేవటంతో బండి వస్తున్నట్టు తెలిసింది.

జగన్నాధం ఒక్కసారి గాబరాలా ఉక్కిరి బిక్కిరయ్యాడు.

## "సులోచన"

"ఒరేయ్ వెంకాయ్! పెట్టె, బెడ్డింగు—తీసుకో! ఒరేయ్ నారాయణ నువ్వు ఆ సంచీ పట్టుకో. రాధిగా, శారదా మీరు ఎడంగా నిలుచోండి. రైలు వొస్తోంది. నేను—ఈ సంచి అందిస్తాను—నారాయణ ముందుగా నువ్వు పెట్టెలోకి ఎక్కు. అబ్బాయ్! చెప్పినవన్నీ జ్ఞాపకం ఉంచుకో. జాగ్రత్త! బస్తీ—వారం వారం వచ్చి నీ పరిస్థితి కనుక్కుంటాను. అదుగో బండి రానే వొచ్చింది. జేబులో టిక్కెట్లు ఉందా....ఆ! లేదూ....నవ్వుతావేం? మామయ్యదగ్గిర ఉందా? ఊఁ....డబ్బు జాగ్రత్తగా వాడు. రాగి కానీ—వెండి రూపాయి సమానం. తెలిసిందా! రైలు.... రైలు....రానే వచ్చింది."

తండ్రి గాబరాకు వెంకటసుబ్రహ్మణ్యం చాటుగా ప్రాణాలు బిగబట్టి నవ్వుకున్నాడు.

రైలు వొచ్చి స్టేషన్లో ఆగింది. గబగబా సామానంతా పెట్టెలో సర్ది వేశారు. పోర్టరు గంట కొట్టాడు. జగన్నాధం ఏదో చెప్పుతూనే ఉన్నాడు. రైలు బయలుదేరింది. రాధిగాడూ, శారదా—చేతులు వూపుతున్నారు, గాలిలో.

రైలు వెళ్ళిపోయింది. జగన్నాధం పిల్లల్ని తీసుకొని ఇంటికి వెళ్లాడు.

*


బస్తీ మీదగానే వెంకటసుబ్రహ్మణ్యానికి ఒక విధమైన ఆనందం కలిగింది. అది అతి సామాన్యమైన పల్లెటూరి వాడికి బస్తీలోని రంగు రంగుల ఎలక్ట్రిక్ దీపాలు చూసినప్పుడు కలిగే ఆనందం లాంటిదే!

మేనమామ నారాయణ హోటల్లో భోజన వసతులు ఏర్పరచీ, రూము అద్దెకిచ్చిన యజమానులకు పిల్లవాడ్ని కనిపెట్టి ఉండమని చెప్పి, కాలేజీ చదువును గురించి తనకు తోచిన అభిప్రాయాల్ని గట్టిపరచీ—ఇంటికి వెళ్లాడు.

మరునాడు కాలేజీకి వెళ్ళాడు, వెంకటసుబ్రహ్మణ్యం. అతను కాలేజీకి నడుస్తూ—త్రోవలో తల పైకి ఎత్తలేదు. తండ్రి మాటల్ని స్మరించుకుంటూ తెన్నుకొని ఆ ప్రకారం నేల చూసుకొని, ప్రక్క దారులు చూడకుండా వెళ్ళాడు. అప్పటికే క్లాసులో విద్యార్థులు వచ్చి ఉన్నారు. ముందు బెంచీలు ఖాళీగా లేవు. మధ్య బెంచీలో కూర్చున్నాడు. రెండో బెల్ కొట్టారు. ఇంతలో ఒక విద్యార్థి వచ్చి—

"ఏయ్! మిస్టర్, ఇది నా చోటు. ఇంకో బెంచీ కెళ్ళు" అంటంతో, వెంకటసుబ్రహ్మణ్యం కిక్కురుమనకుండా ఎవ్వరూ లేని వెనక బెంచీలో కెళ్ళి కూర్చున్నాడు. కాని లెక్చరరు వొచ్చేలోపు అదికూడా నిండింది.

లెక్చరరుగారు అటెండెన్సు వేస్తున్నారు. నంబర్ల ప్రకారం పిలుస్తున్నారు. వెంకటసుబ్రహ్మణ్యానికి గాబరా పుట్టింది. అతనికి నంబరు తెలీదు. క్రితంరోజు చెప్పారట. అతను అదే కాలేజీకి రావటం! ఏం చేయటం! చెమటతో చొక్కా తడిసింది. లెక్చరరుగారు తలవొంచుకొని అటెండెన్సు వేస్తున్నారు. తన ప్రక్కన కూర్చున్న ఒక విద్యార్థి వైఖరి చూసే వెంకటసుబ్రహ్మణ్యానికి వొణుకు పుట్టింది. అతను నాలుగు నంబర్లకు నాలుగు సార్లు అటెండెన్సు చెప్పాడు. ఒకసారి "ప్రజెంటు సార్" అనీ, మరోసారి "యస్ సార్" అనీ, ఇంకోసారి "హియర్ సార్" అనీ గొంతు మార్చి చెప్పాడు. పట్టుబడితే! ఇంకేమన్నా ఉందా! ఒకసారి హైస్కూల్లో అట్లా అటెండెన్సు చెప్పిన పాపానికి హెడ్



"నిజంగా ఆ పిల్ల సావిత్రే!" అనుకున్నాడు వెంకటసుబ్రహ్మణ్యం

మాష్టరు గారు కొట్టిన దెబ్బలు గుర్తుకు రాగా వెంకటసుబ్రహ్మణ్యం శరీరం గగుర్పొడిచింది.

లెక్చరరు గారు ఆ టెండెన్సు వేయడం పూర్తిచేశారు.

ఒక విద్యార్థి లేచి నంబరు తెలీదని అడిగి తెలుసుకున్నాడు. వెంకటసుబ్రహ్మణ్యం కూడా నుదురు చిట్లించుకొని ఆ విధంగానే అడిగి నంబరు తెలుసుకొని—పుస్తకంలో నోటు చేసుకున్నాడు.

లెక్చరరు గారు పాఠం చెప్పుకుపోతున్నారు.

వెంకటసుబ్రహ్మణ్యం శ్రద్ధగా వినేందుకు ప్రయత్నిస్తున్నాడు. కాని వెనక బెంచీలో కూర్చున్నవాళ్ళు ఆ జోలి పడనీయడం లేదు. వాళ్ళ గోలను సణుగూ, భయమూ—కలిగాయి. వాళ్ళు వినటం లేదు. పైగా క్లాసులో అమ్మాయిల వంక చూస్తూ—ఏవో అనుకోరాని మాటలు అనుకుంటున్నారు. వెంకటసుబ్రహ్మణ్యానికి ముళ్ళమీద కూర్చున్నట్టుగా ఉంది. వాళ్ళు అదేపనిగా అమ్మాయిలవంక చూడటం ముసిముసి నవ్వులు నవ్వుకోవటం, పాఠం వినక పోగా వినేవాళ్ళను చెడగొట్టటం, లెక్చరరు గారిని నిర్లక్ష్యభావంతో చూడటం, గుసగుస లాడుకోవటం—వెంకటసుబ్రహ్మణ్యానికి బొత్తిగా నచ్చలేదు. అయినా ఏం చేస్తాడు? ఇక ముందు వెనక బెంచీలో కూర్చోరాదని గట్టిగా తీర్మానించుకున్నాడు.

ఆ మధ్యాహ్నం అందరికంటే అగకంటె ముందు వొచ్చి ముందు బెంచీలో కూర్చున్నాడు, వెంకటసుబ్రహ్మణ్యం.

ముందు బెంచీ ఎదురుగ్గానే ఆడపిల్లలు కూర్చునే బెంచీ. కాని వాళ్ళవంక చూడాలనే ఆసక్తి, ఆలోచన—అతనిలో లేదు. కనుక చూడలేదు. ఎత్తిన మెడ దించకుండా లెక్చరరు గారు చెప్పేది వింటున్నాడు. కాని మధ్యలో—అకస్మాత్తుగా, తెలీకుండానే వెంకటసుబ్రహ్మణ్యం అమ్మాయిలకేసి చూడటం జరిగింది. ముఖ్యంగా బెంచీ మొదట కూర్చున్న అమ్మాయికేసి చూశాడు.

వెంకటసుబ్రహ్మణ్యానికి ఒక్కసారి వొళ్ళు పులకరించినట్లు అయింది. సావిత్రి!—సావిత్రేనా!...నిజంగా, సావిత్రేనా! కొంచెంసేపున్న తరువాత ధైర్యంచేసి మళ్ళీ చూశాడు. అనుమానం తీరింది. నిజంగా ఆ పిల్ల సావిత్రే! ఇక్కడ చేరిందన్నమాట! ఏనాటి సావిత్రి!... నాలుగేళ్ళ క్రితం స్నేహం! ఎంత మారి ఎంతగా ఎదిగింది? చివరికి తన క్లాసులోనే చేరింది....అప్పటి చిలిపితనం, కొంటెతనం— వెక్కిరింపులు, పకపకలు, అంతలోనే ఏడుపు, అంతలోనే నవ్వులు.... వెంకటసుబ్రహ్మణ్యం కొంచెంసేపు తనను తాను మైమరచాడు.

తరువాత తెలుసుకొని—"ఛీ....ఛీ....,తను పాఠం వినకుండా ఇదేమిటి—ఇట్లా ఆలోచిస్తున్నాడు....నాన్న ఏమని చెప్పాడు? తాను చేస్తున్న పనేమిటి?" వెంకటసుబ్రహ్మణ్యం మళ్ళీ పాఠంలో లీనమైపోయాడు. కాని అతని మనస్సు, వెధవది ఎంత కాదనుకున్నా— అయస్కాంతపు ముక్కలాగా, ఆ వైపుకే లాగుతోంది.

ఫిజిక్సు లెక్చరరుగారు "డైనమిక్సులో ఫ్లై లా సిటీ" చెబుతున్నారు. వెంకటసుబ్రహ్మణ్యం మనస్సు కాస్త చెదిరింది.

తనను సావిత్రి చూసిందా?...గుర్తించిందా? ఆ ప్రశ్నకు జవాబుకోసం—తాపీగా మళ్ళీ ఆ పిల్లవంక చూశాడు, వెంకటసుబ్రహ్మణ్యం. కాని ఆ అమ్మాయి పాఠం వింటోంది. వెంకటసుబ్రహ్మణ్యం కృంగిపోయాడు.

ఆరోజు సాయంత్రం ఇంటికి పోగానే తండ్రి మాటప్రకారం—అతను కాలేజీలో చెప్పిన పాఠాలన్నీ బాగుగా చదువుకున్నాడు.

వెంకటసుబ్రహ్మణ్యం రోజూ కాలేజీకి వెళుతున్నాడు. ముందు బెంచీలోనే కూర్చుంటున్నాడు. చెప్పేవి శ్రద్ధగా వింటున్నాడు, ఇంటికొచ్చి విన్నవాటిని చదువుకొంటున్నాడు. బస్తీకి వొచ్చి నెలరోజులైనా తండ్రిమాట జవదాటి, బస్తీ అలవాట్లలోకి జొరబడలేదు, వెంకటసుబ్రహ్మణ్యం. తండ్రి మాటలు అతని చెవుల్లో గింగురుమంటూనే వున్నాయి. నిత్యమూ రాత్రి పడుకున్న తరువాత ఇంటిదగ్గర వాళ్ళను తలుచుకుంటాడు.

వెంకటసుబ్రహ్మణ్యం ఇన్ని రోజులనుంచి చూస్తున్నాడు—ఒక్కరోజు సావిత్రి తన వంక చూసినట్టు పసిగట్టలేక పోయాడు. ఎందుచేతనో రాను రాను—అవ్యక్తంగా సావిత్రి ఒక సమస్యగా తయారౌతూవుంది. మరి ఆ పిల్లలో గర్వమే వుందో, క్లాసులో ఆడపిల్లలు మగపిల్లల వంక చూడడం భావ్యం కాక అట్లా చేయటం లేదో—అతను ఒక నిర్ణయానికి వచ్చి తృప్తిపడలేక పోయాడు.

ఒకరోజు సాయంత్రం హోటల్లో భోంచేసి ఇంటికి వొస్తున్నాడు. త్రోవలో సినిమా హాలు దగ్గర సావిత్రి ఎవరో మనిషి ప్రక్కన నిలబడింది. తండ్రి కాదు. మరెవ్వరు? బాబాయి ఏమో! చూస్తూండగానే వాళ్లు మెట్లెక్కి పైకి వెళ్ళారు. వెంకటసుబ్రహ్మణ్యానికి వెళ్ళాలనిపించింది. కాని తండ్రి వాక్కులు స్ఫురణకు రాగానే జంకాడు. ఏమైతేనేం, సావిత్రితో మాట్లాడవొచ్చు అనే ఉత్సాహంతో ప్రాణంమీదకొచ్చి రూపాయ టిక్కెట్టు కొనుక్కొని వెళ్ళి సావిత్రి ప్రక్కనే కూర్చున్నాడు.

"సావిత్రీ! నువ్వు ఇక్కడ వుంటున్నావా?" అన్నాడు.

సావిత్రి వెంకటసుబ్రహ్మణ్యాన్ని గుర్తించింది.

"నువ్వా! గుర్తు పట్టలేకపోయాను, ఇన్నాళ్ళనుంచీ."

వెంకటసుబ్రహ్మణ్యానికి పట్టరాని సంతోషమైంది. విందుగా నవ్వుకున్నాడు.

సావిత్రి ఎదిగింది. ఎలక్ట్రిక్ బల్బుల కాంతిలో ఆమె మెరిసిపోతోంది. ఆమె చెక్కిళ్లు గులాబి పువ్వుల్లాగ వున్నాయి. కళ్ళల్లో ఎటువంటి కాంతి, ఆకర్షణ! మాటల్లో ఎటువంటి సౌందర్యం! నవ్వితే బుగ్గలు ఎంత సహజమైన సొగసుతో గుంటలు పడుతున్నాయి!

జార్జెట్ వాయిల్ సిల్కు పరికిణీపైన, నెమలి కంఠపు రంగు జాకెట్ పైన—జార్జెట్ వాయిల్ సిల్కు పచ్చటి వోణీ! శంఖం లాంటి గుండ్రని కంఠం క్రింద, రాళ్ళ నెక్లెస్!

ఆమె ప్రక్కన కూర్చుని వెంకటసుబ్రహ్మణ్యం అదోరకమైన ఆనందాన్ని పొందుతున్నాడు. మూడు గంటలసేపు హాల్లో కూర్చున్న లోపుగా తండ్రిమాట స్ఫురణకు రాలేదు, వెంకటసుబ్రహ్మణ్యానికి.

సావిత్రి ఎక్కడ ఉంటున్నదీ అడిగి తెలుసుకున్నాడు. పైపెచ్చు సావిత్రి ఒకసారి రమ్మన్నది కూడా.

ఆ రాత్రి వెంకటసుబ్రహ్మణ్యానికి చాలసేపటి వరకూ నిద్ర పట్టలేదు.

మరునాడు జగన్నాథం వచ్చాడు, కొడుకును చూసి వెళ్ళేందుకు. తన మాట ప్రకారమే వెంకటసుబ్రహ్మణ్యం నడుచుకొంటున్నాడని తృప్తిపడి జగన్నాథం ఇంటికి వెళ్ళాడు.

★

క్వార్టర్లీ పరీక్షలు అయిపోయినాయి. సెలవులకు ఇంటికి వెళ్ళేందుకు సంసిద్ధుడయ్యాడు. ఇంటికి వెళ్ళేముందు సావిత్రితో చెప్పి వెళదామనిపించింది ఎందుకో. ఈమధ్య ఆ పిల్లమీద ఆ పిల్లవాడికి అమితమైన అనురాగం కలుగజొచ్చింది. తనకా బస్తీలో ఆ పిల్ల ఒక్కటే దిక్కు అయినట్లు నమ్మసాగాడు.

వెంకటసుబ్రహ్మణ్యం సావిత్రి ఇంటికి వెళ్ళాడు. పరీక్షలు ఎట్లా రాసినావని ఆ పిల్ల అడిగింది. "ఏదో రాశాను" అన్నాడు. కాని వెంకటసుబ్రహ్మణ్యంకు తను రాసిన రాతయొక్క విలువ తెలీదు. పెద్ద అంచనా కూడా లేదు.

"ఇంటికి వెళుతున్నాను, సావిత్రీ!"

"ఊం!" అన్నది సావిత్రి యథాలాపంగా.

వెంకటసుబ్రహ్మణ్యం మనస్సు చిన్నబోయింది. సావిత్రి కాస్త దిగులన్నా ముఖంలో కనబరుస్తుందని ఆశించాడు. కాని అటువంటిదేమీ జరక్కపోగా ఆమె ముఖం ప్రశాంతంగా ఉంది. వెంకటసుబ్రహ్మణ్యం అప్పుడప్పుడూ అనుకుంటాడు: తనకు సావిత్రిమీద వున్న ప్రేమ, అభిమానం, ఆధిక్యత—తన మీద సావిత్రికి లేవేమో!

వెంకటసుబ్రహ్మణ్యం సెలవులకు ఇంటికి వెళ్ళాడు. ఇదివరకు లేని గౌరవం, ఇంట్లోనైతేనేమి, ఊళ్ళోనైతేనేమి—రావటం, వెంకటసుబ్రహ్మణ్యానికి తగని సంతోషాన్ని తెచ్చిపెట్టింది. 'బస్తీలో చదువుతున్నాడు' అన్న గౌరవం, ఆధిక్యత—అతనికి అంటగట్టారు.

సెలవల్లో ఏం తోచడంలేదని—సావిత్రికి ఒక లేఖ రాశాడు, వెంకటసుబ్రహ్మణ్యం. కాని దానికి ఏవిధమైన జవాబూ రాకపోవటంతో అతని ప్రాణం అల్లల్లాడింది. సెలవలు అయిపోగానే వెంకటసుబ్రహ్మణ్యం మళ్ళీ బందరు వొచ్చాడు.

క్వార్టర్లీ పరీక్షల తాలూకు పేపర్లు తిరిగి పిల్లలకు యిచ్చారు, లెక్చరర్లు. అన్ని పేపర్లలోనూ వెంకటసుబ్రహ్మణ్యానికి ఫస్టుమార్కులు రావడం—అతనికే కాకుండా చాలమందికి ఆశ్చర్యాన్ని కలిగించింది. సావిత్రి సిగ్గుపడ్డది.

వెంకటసుబ్రహ్మణ్యం తన మార్కుల విషయం తండ్రికి తాటికాయంత అక్షరాలతో రాశాడు.

క్వార్టర్లీ పరీక్షలు నిజంగా వెంకటసుబ్రహ్మణ్యంలోని గొప్పతనానికి అద్దాలు. సావిత్రి అతనిలోని ప్రజ్ఞను గుర్తించింది.


ఒకరోజు ఇంటికి వొచ్చిన వెంకటసుబ్రహ్మణ్యంతో మనసిచ్చి, ఆనందంగా మాట్లాడింది. ఆ అమాయకుడు మబ్బుల్లో తేలిపోయాడు.

"నీలో ఇంత తెలివి వుందని నేను అనుకోలేదు." అన్నది సావిత్రి ముసి ముసి నవ్వులు నవ్వుతూ.

వెంకటసుబ్రహ్మణ్యం బుగ్గలు ఎగ్రబారినంయ్. అకస్మాత్తుగా కళ్ళవెంట ఆనందబాష్పాలు రాలేంత పగ్గంతమైంది. ముఖం ఎత్తి ధైర్యంగా ఆ పిల్లవంక చూడలేకపోయాడు.

సావిత్రి తనను ప్రేమిస్తోందని తెలుసుకోవటానికి అతనికి ఎన్నో రోజులు పట్టలేదు. తనలో ఏం చూసుకొని ప్రేమిస్తోందో కూడా వెంకటసుబ్రహ్మణ్యం పసిగట్టాడు. ఆ గుణాన్నే తనలో గట్టిపర్చుకొనేందుకు అతను ప్రయత్నం చేస్తున్నాడు.

వెంకటసుబ్రహ్మణ్యం రాత్రుళ్ళు ఒకటి, రెండు గంటలవరకు మేల్కొని చదవనారంభించాడు. క్లాసులో లెక్చరరు ప్రశ్న అడగటం ఆలస్యం—వెంటనే జవాబు ఇచ్చే


ప్రతిదినము మీరు మలిన
ములోని క్రిములనుండి
అంటురోగమును పొందే
ప్రమాదమున్నది
లైఫ్‌బాయ్‌తో ఈ క్రిములను
కడిగివేసి మిమ్ములను మీరు
ప్రతిదినము కాపాడుకొనండి
లైఫ్‌బాయ్
సబ్బు
ప్రతిదిన మలినములోని క్రిముల
నుండి మిమ్ములను కాపాడును
లైఫ్‌బాయ్‌యొక్క
"రక్షక నురగ"
మీ ఆరోగ్యమును
కాపాడును
LIFEBUOY
SOAP
LIFEBUOY SOAP
ఇండియాలో తయారుచేయబడినది
L. 251-X52 TL

## సృష్టి

★

మనుమడు: బామ్మా! ఈ జాతి బొమ్మ చూశావా? అచ్చంగా బతికివున్న పిల్లాడే!

బామ్మ: మరే అబ్బాయ్! అయితే ఇవెల్లా సృష్టిస్తారు?

మను: పోత పోస్తారట.

బామ్మ: ఇది ఒక్కొక్కటి ఏమాత్రం?

మను: ఆ రేసీ, ఏడేసీనూ!

బామ్మ: అబ్బో, ఏం ధరా! నా చిన్నతనంలో పిల్లలు వాళ్ళంతట వాళ్ళు పుట్టుకు రావడమే గాని, డబ్బోసి పిల్లల్ని సృష్టించడం అంటూ లేదు.

—శ్రీ మాచేటి వెంకట సీతాపతిరావు

వాడు. జవాబు ఇచ్చాక గర్వంగా సావిత్రి వంక చూసేవాడు. సావిత్రి సిగ్గుతో ముడుచుకొన్న మల్లెమొగ్గ అయ్యేది. అతను అపరిమిత ఆనందాన్ని పొందేవాడు.

వెంకటసుబ్రహ్మణ్యం తరచూ సావిత్రి ఇంటికి వెళ్ళ నారంభించాడు. ఆ అమ్మాయికి నోట్సులు రాసి పెట్టేవాడు. తెలియనివి ఏమన్నా వుంటే వివరించి చెప్పేవాడు.

అర్ధ సంవత్సరపు పరీక్షలు వొచ్చినాయి: వెంకటసుబ్రహ్మణ్యం విపరీతంగా చదివాడు. నిజంగా అంత చదవక్కర్లేదు. కాని అందరికంటె ఫస్టు మార్కులు రావాలనీ, తనను సావిత్రి మెచ్చుకోవాలనీ — అతని ఆశయం. ఆ ఆశయంతోనే తృప్తిగా పరీక్షలు రాశాడు.

పరీక్షలు అయిపోవటంతోనే శెలవులు ఇచ్చారు. కాని వెంకటసుబ్రహ్మణ్యానికి ఇంటికి వెళ్ళాలనే ఆశక్తి కలుగలేదు. అక్కడికి రెండు రోజులు బందర్లోనే వున్నాడు. సావిత్రితోడి సాంగత్యంలోని ఏదో "ఇది" అని నిర్ణయించలేని ఆకర్షణను వొదలలేక. కాని తండ్రికి సంజాయిషీ ఏం చెప్పాలి? అనే ప్రశ్న ఎదురవటంతో అతను ఇంటికి వెళ్ళాడు.

సెలవలు పది రోజుల్లో వెంకటసుబ్రహ్మణ్యం రెండు లేఖలు వ్రాశాడు— ఒక్కొక్క లేఖా ఒక్కొక్క రోజు ఆలోచించి. కాని ఒక్క లేఖకు మాత్రమే సావిత్రి నుంచి జవాబు వొచ్చింది.

అర్ధ సంవత్సరపు పరీక్షల్లో కూడా వెంకటసుబ్రహ్మణ్యానికే అన్ని సబ్జక్టులలో ఫస్టు మార్కులు వొచ్చాయి.

ఒక రోజు సావిత్రితో అన్నాడు గర్వంగా—

"చూడు సావిత్రీ! అన్నిట్లో నాదే ఫస్టు మార్కు—"

"నువ్వు తెలివి గలవాడివి" అన్నది సావిత్రి నవ్వుతో.

ఆ పొగడ్తకు అతను తబ్బిబ్బు అయ్యాడు. సావిత్రి కళ్ళల్లోకి గాఢంగా చూశాడు. ఆ పిల్ల సిగ్గుపడి, చెక్కిళ్ళు అదరగా—ముఖాన్ని ప్రక్కకు తిప్పుకుంది.

చేతులతో నిండుగా కౌగలించుకొని, ఆ చెక్కిళ్ళమీద, పెదాలమీద—ముద్దు పెట్టుకొంటే ఎట్లా ఉంటుంది? ఈ భావన రాగానే వెంకటసుబ్రహ్మణ్యం వొళ్ళు కొత్త ఆనందంతో ఝల్లుమన్నది. నరాల్లోకి ఏదో నూతన శక్తి అకస్మాత్తుగా ప్రవేశించినట్టు చలించాడు. కాని వెంకటసుబ్రహ్మణ్యం ఆ సాహసం చేయలేదు.

రోజులు గడిచినకొద్దీ వెంకటసుబ్రహ్మణ్యం సావిత్రిలో కొత్త అందాలను చూడ నారంభించాడు. అతని ప్రేమ అభివృద్ధి చెందుతూ ఒక రూపాన్ని ఏర్పరచుకొనే స్థితిలోకి రాబోతోంది. కాని అతను తనపట్ల సావిత్రికి ఎంత ప్రేమ ఉందో పరీక్షను పెట్టలేదు. నోరు తెరిచి "నన్ను ప్రేమిస్తున్నావా, సావిత్రీ?" అనలేదు.

ఆ సంవత్సరం గడిచింది. సంవత్సరాంతపు పరీక్షలు బాగా రాశాడు, వెంకటసుబ్రహ్మణ్యం. ఇంటికి వెళ్ళినప్పుడు అతనికి కళ్ళనీళ్ళ పర్యంతమైంది, సావిత్రిని వొదిలి వెళ్ళవలసి వొచ్చినందుకు. వారానికో ఉత్తరం రాసేట్టు సావిత్రిచేత ప్రమాణం చేయించుకొని— వెళ్ళాడు.

★

వేసవి కాలపు మూడు నెలల సెలవల్లో వెంకటసుబ్రహ్మణ్యం కాలేజీ పుస్తకాలు బాగా చదివాడు. తండ్రి జగన్నాథం చాల సంతోషించేవాడు, కొడుకుయొక్క ఎడతెరిపి లేని చదువుకు. కాని వెంకటసుబ్రహ్మణ్యం చదువు తండ్రిని సంతోషపెట్టటానికి కాదు, సావిత్రి ఎదుట మెప్పుపొందటానికి, క్లాసులో గౌరవాన్ని నిలబెట్టుకోవటానికి.

సెలవల్లో దాదాపు పది ఉత్తరాలవరకూ రాశాడు. అందులో నాలుగు సార్లు మాత్రమే సావిత్రినుంచి జవాబులు వచ్చాయి.

సెలవలు అయిపోవటంతో వెంకటసుబ్రహ్మణ్యం పెట్టీ బెడ్ చేసికొని మళ్ళీ బందరు వొచ్చాడు. ఆ రోజునే సావిత్రి ఇంటికి వెళ్ళాడు.

"సెలవల్లో ఏం ఘనకార్యాలు చేశావు?" అన్నది సావిత్రి.

"బాగా చదివాను" అన్నాడు సంతోషంగా.

సావిత్రి ముఖం చిట్లించుకుంది. వెంకటసుబ్రహ్మణ్యం పసి హృదయం తల్లడిల్లింది.

"నీకు ఎప్పుడూ చదువు గొడవేనా? ఈ సెలవల్లో ఏం సినిమాలు చూశావు?"

వెంకటసుబ్రహ్మణ్యం గుటకలు మింగాడు. సావిత్రినుంచి ఇటువంటి అగ్రాహ్యమైన ప్రశ్న వొస్తుందని తలచలేదు; సెలవల్లో ఆకతాయిగా తిరక్కుండా చదివిన తనను అభినందిస్తుందని ఎంతో ఉత్సాహంతో వొచ్చాడు.

"ఏమీ చూడలేదు" అటువంటి జవాబు చెప్పవలసి వొచ్చినందుకు అతను సిగ్గుపడ్డాడు.

సావిత్రి ముఖం ప్రక్కకు తిప్పుకుంది. కాకతాళీయంగా వొచ్చిన ఈ మార్పు అతనికి అర్థం కాలేదు.

వెంకటసుబ్రహ్మణ్యం మరి రెండు మాసాల్లో సావిత్రిలో కలలో తలచని మార్పుల్ని గమనించాడు. ఆ పిల్ల తనను ప్రేమించడంలేదని తెలుసుకున్నాడు. అందువల్ల కలిగే హృదయ బాధ ఒకంతైతే—ఆ అమ్మాయి మరో వెధవాయినట్టు "ప్రేమ" లాంటిది చూపెంచుక సంసిద్ధురాలైందని తెలియ వొచ్చాక ఆ బాధ ద్విగుణీకృతమైంది. ఆత్మ విమర్శ జరుపుకున్నాడు. తను ఇన్నాళ్ళుగా తనలో ఏ గుణం సావిత్రిని ఆకర్షిస్తుందని తలంచాడో— ఆ గుణం నిజంగా సావిత్రిని ఆకర్షించలేదు. పైపెచ్చు ఆ మెహలో జుగుప్సను రేకెత్తించినట్టు తెలియవొస్తోంది.

సావిత్రి ఇంటికి చంద్రం అనే అబ్బాయి వొస్తున్నాడు తరుచుగా. వానికి క్లాసులో ఏమీ మార్కులు గావు. ఫ్రంటు క్రాపు వేసుకొస్తాడు, జమీందారు బిడ్డలాగా. ఎప్పుడూ ఆ కొత్త సైకిలుమీద బలాదూరుగా తిరుగుతూంటాడు. నిత్యమూ సినిమాలు చూస్తూంటాడు. వానిలో ఏం గొప్పతనం ఉంది—సావిత్రి వాన్ని ప్రేమించ

టానికి? నాని తండ్రి సావిత్రి తండ్రికి బంధుత్వపు పుటలు తిరగవేసుకోగా ఏదో బంధువు అవుతాడట. వా డెక్కడ దాపురించాడు తన పాలిట రావణాసురుడుగా! అనుకున్నాడు చాలసార్లు వెంకటసుబ్రహ్మణ్యం.

రాను రాను వెంకటసుబ్రహ్మణ్యం పరిస్థితి "ట్రాజెడీ" లో పడుతోంది. సావిత్రి ప్రేమను గురించే తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఆ పిల్లకు తనంటే ఎందుకు ప్రేమ లేకపోవాలి? ఇన్నాళ్ళనుంచీ చూపించేది "ప్రేమ" కాదా? తను అనవసరంగా ప్రాకులాడటమేనా?

ఒక రోజు అడిగాడు సావిత్రిని ముఖా ముఖీగా.

"సావిత్రీ! నేనంటే నీకు ప్రేమ లేదా?"

పాపం, అతన్ని చూస్తే సావిత్రికి జాలి వేసింది. కాని ఆ భావం వ్యక్తపరచలేదు.

"నీ పద్ధతులు నాకేం నచ్చవు సుబ్రహ్మణ్యం! నీకు చదువే జీవితం. చదువే ప్రపంచం. ఇంకో విషయంమీద నీకు ఇంటరెస్టు లేదు. పాత కాలపు విద్యార్థిలాగ ఉంటావు. ఇప్పటి విద్యార్థి కుండాల్సిన లక్షణాలు నీలో లేవు. చదువుకోసమే పుట్టినట్టుగా వుంటావు"

సావిత్రిమాటలు వెంకటసుబ్రహ్మణ్యంలో ఒక విప్లవాన్ని తెచ్చాయి. వెనక్కు తిరిగి చూసుకున్నాడు, ఆత్మ విమర్శ చేసుకున్నాడు. రూముకు వెళ్ళి అద్దంలో తన రూపాన్ని చూసుకున్నాడు. అతనికి నవ్వు కలిగింది. కొంతసేపు హృదయం అవ్యక్తమైన సంతోష రసంతో ఊగిసలాడింది. ఏదో కిటుకును కనుగొన్నట్టు—మనస్సు తేలికపడింది.

తనకు ఇప్పటికి తెలిసింది—సావిత్రి ఎందుకు ప్రేమించడంలేదో. తను ఏ పద్ధతిలో ఉన్నాడు? తను ధరించే వస్త్రాలు ఎటువంటివి? సంవత్సరానికి ఎన్ని సినిమాలు చూస్తున్నాడు? నిజమే—తనకు చదువు తప్ప మరో ప్రపంచంలేదు. ఇన్నాళ్లుగా సావిత్రిని తప్పుడు కోణంలో అర్థంచేసికొని, అనవసరపు శ్రమంతా చేసి—ఆమె ప్రేమకు దూరమైనాడు. తనలో ఏం అందం తక్కువని? తన లాగా ఎర్రగా ఉన్నాడా—ఆ చంద్రం? తను బుష్కోటు వేస్తే, ఇన్షర్టు వేస్తే—వాడికంటె ఎన్నో వందలరెట్లు అందంగా ఉంటాడు. తనలో మార్పు రావాలి. తనను సావిత్రి మెచ్చుకోవాలి. తనను సావిత్రి ప్రేమించాలి!

ఆ రోజే వెంకటసుబ్రహ్మణ్యం కాలేజీ పుస్తకాలు కట్టకట్టి ఒక మూల పెట్టాడు. ఆ రోజు రాత్రి రెండు సినిమాలు చూశాడు. మరునాడు ఉదయం సావిత్రి ఇంటికి వెళ్ళి రెండు సినిమాలు చూసివొచ్చినట్టు చెప్పి, ఆ సినిమాల్లో తనకు నచ్చిన సంఘటనల్ని వివరించి చెప్పాడు.

రెండు మాసాల్లో వెంకటసుబ్రహ్మణ్యం చాలా భాగం మారాడు. తనలోని ప్రతి మార్పుయొక్క ప్రయోజనమూ "సావిత్రి ప్రేమను ఆకర్షించడం కోసమే" అన్నట్టు వ్యవహరించేవాడు. క్లాసు పుస్తకాలు చదవటం పూర్తిగా మానివేశాడు. ఎప్పుడూ సావిత్రి ఇంటిదగ్గర వెళ్ళి కూర్చునేవాడు.

క్వార్టర్లీ పరీక్షలు వొచ్చినయ్. కాని వెంకటసుబ్రహ్మణ్యం బాగా రాయలేదు. కారణం: చదవకపోవటమే. సెలవల్లో వెంకటసుబ్రహ్మణ్యం ఇంటికి వెళ్ళలేదు, ప్రయివేటు క్లాసులు వున్నాయని, సెలవల్లో ఇంటికి రావటం పడదని—తండ్రికి ఉత్తరం రాశాడు. జగన్నాథం కొడుకుయొక్క పూర్వపు ప్రవర్తన చూసి అట్టే శ్రద్ధ తీసుకోవడం మానివేశాడు.

పరీక్ష పేపర్లు ఇచ్చారు. వెంకటసుబ్రహ్మణ్యానికి క్లాసులో చాలమంది కంటె తక్కువ మార్కులు వొచ్చాయి. ప్రతి పరీక్షలోనూ ఫస్టు మార్కులు వొచ్చే వెంకటసుబ్రహ్మణ్యం హఠాత్తుగా మార్కులు విషయంలో ఇంత క్రిందికి దిగజారడం—లెక్చరర్లకే కాకుండా క్లాసులోని విద్యార్థు లందరికీ ఆశ్చర్యాన్ని తెచ్చిపెట్టింది. కాని గమ్మత్తేమిటంటే, వెంకటసుబ్రహ్మణ్యం ఆతక్కువతనానికి క్రుంగిపోలేదు. చిరునవ్వు నవ్వుకున్నాడు.

సావిత్రి అడిగింది.

"మార్కులు అట్లా వొచ్చాయేం?"

సావిత్రి యిట్లా అడగటం వెంకటసుబ్రహ్మణ్యానికి బాధుండలేదు.

"చంద్రానికి ఎన్ని వొచ్చాయేం?"

సావిత్రి ముఖం చిట్లించుకుంది. వెంకటసుబ్రహ్మణ్యం హృదయం కలుక్కుమంది.

"వెధవది మార్కులు దేముంది? ఎన్ని వొస్తేనేం?" అని నిర్లక్ష్యంగా మాట్లాడాడు.

వెంకటసుబ్రహ్మణ్యం ప్రేమ వ్యవహారం చాల దూరం పోయింది. అతను సావిత్రిని ఇంత గాఢంగా ప్రేమించాడని చెప్పేందుకు లేదు. అర్ధ సంవత్సరపు పరీక్షలు అయినా గూడా వెంకటసుబ్రహ్మణ్యం క్లాసు పుస్తకాలు చదవ నారంభించలేదు. ఎప్పుడూ సావిత్రిని గురించి ఆలోచనలే! క్లాసులో ఆమెను చూసే మైమరపులో పాఠాలు వినేవాడు కాడు. ఏ అందమైన ఆడదాన్ని చూసినా—తన సావిత్రి అందంతో పోల్చుకొని మురిసిపోయే వాడు.

పబ్లిక్ ఎగ్జామినేషన్సు దగ్గరకు వొస్తున్నాయి. వెంకటసుబ్రహ్మణ్యం ఏ పుస్తకంలో ఏం పాఠాలు అయినాయో ఇంకా తెలుసుకొనే పరిస్థితిలో లేడు. సాయంత్రం అయ్యేటప్పటికి స్నానంచేసి, బుష్షర్టు వేసి, తల దువ్వుకొని, ముఖానికి స్నో వగైరాలు పులుముకొని—సావిత్రి ఇంటికి వెళ్ళేవాడు. బాతాఖానీ వేసేవాడు. కాని చాలసార్లు అతను వెళ్ళేటప్పటికి చంద్రం ఆ పిల్లతో కులాసాగా మాట్లాడుతూండేవాడు. వెంకటసుబ్రహ్మణ్యానికి వొళ్ళంతా కత్తులతో పొడిచినట్లు ఉండేది. అతనికి అప్పుడప్పుడూ

## కర్తవ్యం

★

రాజారావుగారు ఒక సైన్యంలో చేరడానికి వెళ్ళి, అక్కడ పెద్ద సేనానితో మాట్లాడుతూండగా,

సేనాని: అనుభవం ఏమన్నా సంపాదించావా?

రాజారావు: చిత్తం.

సే: నీకు సేన వుందనుకో. నాలుగు వేపుల్నుంచి శత్రుసైన్యాలొచ్చి పడుతున్న వనుకో, నీ పై సుబేదారు దక్షిణం అంటా డనుకో, మీ సేనలు ఉత్తరం అంటా యనుకో నీకు తూర్పుగా పోవాలని ఉందనుకో.

రాజా: నే ననుకోనండి.

సే: కబడ్దార్! అనుకో! అప్పు డేం జేస్తావ్?

రాజా: చిత్తం. రాజీనామా దాఖలు చేస్తాను.

—శ్రీ మాజేటి వెంకట సీతాపతిరావు

## చిల్లర లేదు

"నాగయ్యని దవడ లెంపకాయ కొట్టినందుకు వెంకట్రామయ్యకి అర్ధ రూపాయ జుల్మానా విధించాం" అని జడ్జిగారు తీర్పు చెప్పిన ఉత్తర క్షణమే వెంకట్రామయ్య వెళ్ళి నాగయ్యని సాగదీసి ఇంకోటి కొట్టగా,

జడ్జి: ఏమిటిది?

వెం: రూపాయ ఇదిగో నండి!

జడ్జి: మా సమక్షమందు ఏమిటి అల్లరి?

వెం: అల్లరి లేదండి, చిల్లర లేదు.

★

## భిన్నము

★

నాల్గవక్లాసు చదువుతున్న సోమన్న తండ్రితో,

సోమన్న: మన తలుపు మీద 3/9 అని వుందేమిటి నాన్నా?

తండ్రి: అదా, అది యింటి నెంబరు.

సో: ఇది నే నేవాళ్ళ లెక్కల్లో మున్నా వస్తుంది నాన్నా!

తం: ఏం?

సో: ఆ భిన్నంలో మూడు "కామను" కొట్టేసి 1/3 వెయ్యాలి నాన్నా!

—శ్రీ మాజేటి వెంకట సీతాపతిరావు

—సావిత్రి తనను ప్రేమించడంలేదేమో అన్న సందేహం కలుగుతూండేది కాని, అటువంటి సందేహాన్ని మనస్సులో వుంచుకోవటం అతని కిష్టంలేదు.

పరీక్షలింకా పదిహేను రోజులే ఉన్నాయి. కాని వెంకటసుబ్రహ్మణ్యం ఒక్క సబ్జక్టూ—పరీక్షకు వెళ్ళే విద్యార్థి చదివినట్టు చదవలేదు. అతనింకా తనను తాను విమర్శించుకొనే స్థితిలోకి రానట్టు అగపడుతోంది.

ఆరోజు సాయంత్రం వెంకటసుబ్రహ్మణ్యం మామూలుప్రకారం సావిత్రి ఇంటికి వెళ్ళాడు. క్రింది గదిలో లేకపోతే పైగదిలోకి వెళ్ళాడు. ఆరోజు కిశోర్ లో—కొత్త సినిమా కావడం చేత దానికి వెళ్ళేందుకు టిక్కెట్లు బుక్ చేసికొని వచ్చాడు.

దక్షిణవైపు గదిలోంచి నవ్వులు వినిపించినై. పైమెట్టుమీద ఉన్న వెంకటసుబ్రహ్మణ్యం దిగ్భ్రాంతి చెందాడు. ఆ నవ్వులు సావిత్రీ—చంద్రాలవి. అతని కాళ్లు వొణికాయి, కళ్ళల్లోకి దుఃఖం తన్నుకొచ్చింది. అడుగు ముందుకు పడలేదు. ఉద్వేగంతో హృదయం వూగిపోతోంది. గదిలో నవ్వులు అధికమైనాయి.

వెంకటసుబ్రహ్మణ్యం కిటికీలోంచి గదిలోకి చూశాడు.

....చంద్రం వొళ్ళో సావిత్రి కూర్చుని ఉంది. కబుర్లు చెప్పుకొంటూ ఇద్దరూ నవ్వుకుంటున్నారు.

వెంకటసుబ్రహ్మణ్యానికి కళ్లు చీకట్లు కమ్మాయి. క్రింద పడిపోయేంత పని జరిగింది. తూగిపోతో మెట్లు దిగి—రూముకు వొచ్చేశాడు.

ఆ రాత్రి అన్నం తినలేదు, తెల్లవారూ ఏడ్చాడు, వెంకటసుబ్రహ్మణ్యం. ఆ రాత్రే ఒక నిర్ణయానికి వొచ్చాడు.

మరునాడు ఉదయం సావిత్రి ఇంటికి వెళ్ళి సావిత్రిని అడిగాడు:

"సావిత్రీ! నన్ను పెళ్ళి చేసుకుంటావా?"

నవ్వుకుంది, సావిత్రి. అతని అమాయకత్వానిక్కామోసు!

"మా వాళ్ళు నన్ను చంద్రానికిచ్చి పెళ్ళి చేయాలనుకుంటున్నారు...."

"నువ్వు ఒప్పుకున్నావా?"

"ఆఁ!..."

వెంటనే రూము కొచ్చాడు, వెంకటసుబ్రహ్మణ్యం.

★

రూములో కూర్చున్న దగ్గర్నుంచీ వెంకటసుబ్రహ్మణ్యం ఆత్మవిమర్శ చేసుకో నారంభించాడు.

కట్ట కట్టబడి, బూజు పట్టబడిన క్లాసు పుస్తకాల కేసి అతని కంట పడేసరికి—హృదయంలో దుఃఖం ఒక్కసారి కట్టలు త్రెంచుకున్నంత పనైంది.

తను ఎటువంటి స్థితిలోకి దిగజారాడు? తన తండ్రి తనను ఏ ఉద్దేశ్యంతో ఇక్కడికి పంపించాడు? తను యీ—రెండు సంవత్సరాలుగా చేసిన పని ఏమిటి?

క్యాలెండరు వంక చూశాడు.

ఫిబ్రవరి ఇరవై ఏడు!—పరీక్షలు మార్చి తొమ్మిది!

తను ఏం చదివాడు?

పరీక్షకు ఎట్లా వెళతాడు?

నాన్న, అమ్మ, ఊళ్ళోవాళ్ళు—పరీక్ష కాళ్ళనుండా వీళ్ళందరికీ తను ముఖం ఎట్లా చూపిస్తాడు? తనమీద నాన్న ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు? ఎంత డబ్బు ఖర్చు చేశాడు? తను తప్పుడు మార్కులు వేసి వ్రాసిన ఉత్తరాల నన్నిటినీ నమ్మి వుంటాడు!

తన జీవితం వక్రగతిలో నడిచింది. అందుకు కారణం సావిత్రే! సావిత్రే తనను యీ స్థితికి తెచ్చింది!....ఆమె దేముంది? ఆమెను తను మొదట—తప్పుడుగా అర్థం చేసుకున్నాడు. తన జీవితం కూడా ఆ దారిలోనే గడిచింది!

తను ఇప్పుడేం చేయాలి?

పరీక్షకు వెళ్ళటమా? మానటమా?

పరీక్షకు వెళ్ళితే మటుకు తను ఏం ప్యాసవుతాడు? పరీక్ష తప్పితే తనకు ఏం విలువ ఉంటుంది? నాన్న ఏమంటాడు? ఊళ్ళోవాళ్ళు ఎట్లా అర్థం చేసుకుంటారు?

తను ఏం చేయాలి?

తను ఎలా మారిపోయాడు? [illegible] అటువంటిని యీ సంవత్సరంలో....తెలియని యీ మార్పుకు ఎవరు బాధ్యులు?

సావిత్రి! సావిత్రి!! సావిత్రి!!!

తనచేత ఆకర్షింపబడి, కవ్వించబడి, 'ఆమె తప్ప తనకింకెవరూ ప్రపంచంలో లేరు' అన్నట్లు చేసుకోబడి—చివరకు తనను ఎందుకూ పనికిరానివాడిలాగ చేసింది. తన భవిష్యత్తు కారు చీకటికి కారణం—ఆమే! తను [illegible] కావడానికి కారణం—ఆమే! ఆమె తన్నెందుకు మోసం చేయాలి?

తనదే తప్పు!

తాను నమ్మిన ప్రేమకు—ఆమె హృదయంలో స్థానం లేదు. అది తను గమనించలేదు.

ఆమెచేత ప్రేమించబడేందుకు—తన ముఖ్యమైన కాలాన్ని బలి చేశాడు. ఆమెనుంచి ప్రేమకోసం తను క్రొత్త జీవితాన్ని అలవర్చుకున్నాడు.

కాని—చివరకు మిగిలింది......

వేదన!

తను ఇప్పుడు ఎంత ఏడిస్తేమటుకు ఏం లాభం?...తను ఏడవక చేసేదేముంది? ఈ నాలుగు రోజులల్లో తను ఏం చదువుతాడు?

ఆరోజు అన్నం తినలేదు, వెంకటసుబ్రహ్మణ్యం. సాయంత్రంవరకూ రూములో కూర్చుని కుమిలి కుమిలి ఏడ్చాడు.

సాయంత్రం చీకటిపడగానే రూములోంచి బయలుదేరాడు, రూముకు తాళం వేసినట్టు లేదు. ఆలోచనలతో, ఆవేశాలతో, ఆవేదనలతో—మనిషి చాల హైరానా పడిపోయాడు. అందులో రాత్రినుంచి అన్నంకూడా తినలేదు. పట్టాభి మార్కెట్టు దగ్గరకు వచ్చాడు. జనం సమ్మర్దంగానే ఉన్నారు

ఎదురుగుండా టాక్సీలైటు వేగంగా వొస్తోంది. జనం తొలుగుతున్నారు. కాని వెంకటసుబ్రహ్మణ్యం తొలగలేదు. మరీ నిజం దూరంలోకి రాగానే గబుక్కున ప్రక్కకు తప్పుకున్నాడు.

తను కారుక్రింద పడితే...

చనిపోతే!

ఏం చనిపోతే! తను బ్రతికివుండి ఎవరిచేత 'ఆవును' అనిపించుకో గలుగుతాడు—తను చేసిన పనికి!

తను పరీక్ష వ్రాయలేక!

నాన్న, అమ్మ, ఊళ్ళోవాళ్ళు—పరీక్ష వ్రాయకుండా తిరిగొచ్చిన తను ముఖం ఎలా చూపిస్తాడు? తనమీద నాన్న ఎన్ని ఆశలు పెట్టుకున్నాడు! ఎంత డబ్బు ఖర్చుచేశాడు? తను తప్పుడుమార్గాలు వేసి వ్రాసిన ఉత్తరాల నన్నిటినీ నమ్మివుంటాడు!

తను ఏ ముఖంతో తన వూరు వెళతాడు?

బజార్లో నడుస్తున్నాడు, వెంకటసుబ్రహ్మణ్యం. టవున్ చివరికి వొచ్చాడు. మునిసిపాలిటీవాళ్ళ వీధి లైట్లను కూడా దాటి వెళ్ళాడు. నిర్మానుష్యం! చీకటి!—చెట్లు, ఇసుక భూమి. మళ్ళీ తిరిగి టవున్‌లోకి వొచ్చాడు, రామానాయుడుపేట వెళ్ళాడు, ప్రెంచిపేట చుట్టూ తిరిగాడు, జవారుపేట, రాజుపేట వెళ్ళాడు—అర్ధరాత్రికి కాబోలు సావిత్రి ఉండే మేడ దగ్గరకు వెళ్ళాడు.

సావిత్రి గదిలో లైటు వెలగటం లేదు. 'విశ్రాంతిగా నిద్రపోతోంది కాబోలు!' అనుకున్నాడు వెంకటసుబ్రహ్మణ్యం.



తొలకరి నవ్వు

ఫొటో: శ్రీ దాసరి రాధాకృష్ణమూర్తి

సావిత్రి మేడ కేసి చూస్తుంటే అతని గుండె పగిలి నీరైనట్లు అయింది.

గబగబ ముందుకి నడిచి వెళ్ళాడు చీకట్లో.

మరునాడు ఉదయం రూముకి రాలేదు వెంకటసుబ్రహ్మణ్యం.

పరీక్షలైపోయినై. కాని వెంకటసుబ్రహ్మణ్యం ఆ రాత్రే బందరును విడిచిపెట్టి వెళ్ళాడు—ఎక్కడికో!

తండ్రి జగన్నాధం—రూము అడ్రసు ఇచ్చిన వాళ్లు ఉత్తరం రాయగా వొచ్చి, కొడుకు సంగతి విని భోరున ఏడ్చాడు.

కాని వెంకటసుబ్రహ్మణ్యం ఆత్మహత్య చేసికొని వుండడనే మనం భావించవచ్చు. పాలల్లో నీళ్లు కలిపేందుకు ఆ స్కాంగం ఉంటుందా? ఆ సేటువంటి స్వభావంగల అమాయకుడు వెంకటసుబ్రహ్మణ్యం. అతని నిష్కల్మష ప్రేమకు మనం జాలి తలచినప్పటికీ, అతని అమాయకత్వం మనమంచి సానుభూతి కోరుతూనే ఉంటుంది. వెంకటసుబ్రహ్మణ్యం ఆత్మహత్య చేసికొని వుండడనే అభిప్రాయమే యీనాడు ఆ ఊళ్ళో చాలమందిచేత పని చేస్తోంది.

★